# అసెంబ్లీ తీర్మానం సరైంది కాదు



సీఎం దిష్టిబొమ్మను ద హనం చేస్తున్న మాలమహానాడు నాయకులు

- సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

అచ్చం పేట రూరల్, ఫిబ్రవరి 5 : ఏకపక్షంగా అసెం బ్లీలో ఎస్సీ వర్గీకర ణకు తీర్మానం చేయడం తగదని ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్ పోరాట కమిటీ డివిజన్ అధ్యక్షుడు శ్రీశైలం అన్నారు. బుధవారం అంబేద్కర్ చౌరస్తాలో సీఎం రేవం త్‌రెడ్డి అసెంబ్లీ తీర్మానం చేయడంపై నిరసన తెలిపి దిష్టిబొమ్మను దహనంచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ పై ప్రభుత్వానికి నివేదిక ఇచ్చిన డాక్టర్ షమీమ్‌అక్తర్ రిపోర్టు తప్పుల తడకగా ఉందన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో చదవకుండా, అవగాహన లేకుండా మందకృష్ణ బాక్ల్ మెల్ రాజకీయాలకు తలొగ్గి అసెం బ్లీలో తీర్మానం చేయడం నియంతృత్వ విధానమన్నారు. కార్యక్రమంలో హరిశ్చంద్ర, శ్యాంసుందర్, పాండు, సూరయ్య, ఆనంద్ పాల్గొన్నారు.

# గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలి

- పేదలను వృద్ధిలోకి తీసుకురావాలి
- వీసీలో సెర్ప్ సీఈవో దివ్య



వీసీలో పాల్గొన్న కలెక్టర్ సంతోష్, అధికారులు

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 5 : గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలో పేతం చేసి పేదలను అభివృద్ధిలోకి తీసుకురావాలని కలెక్టర్లకు సెర్ప్ సీఈవో దివ్య సూచించారు. బుధవారం కలెక్టర్లు, డీఆర్ డీవోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు, నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ కార్యాలయ సముదాయం నుంచి కలెక్టర్ సంతోష్, డీఆర్‌డీవో, అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సెర్ప్ సీఈవో దివ్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఐదు జిల్లాలు, ఎని మిది మండ లాల్లో అత్యంత పేద కుటుం బాలను గుర్తించి వారిని అభివృద్ధి పథకంలోకి తీసుకురావాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా 6వేల కుటుంబాలను గుర్తించి వారి జీవన ప్రమాణాలను మెరుగుపర్చనున్నట్లు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ జిల్లాలోని అమ్రాబాద్, పదర మండలాలను టీజీఐఎల్‌పీ కార్యక్రమంలో గుర్తించామని, సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఆధార్, రేషన్‌కార్డు, విద్య, ఆరోగ్యం, వైద్యం, బ్యాంకింగ్ సదుపాయాలను కల్పించేలా చూడాలన్నారు. మౌలిక సదుపాయా లైన నీరు, సోలార్‌విద్యుత్, రహదారి, అంగన్‌వాడీ, పాఠశాలు వంటి సదుపా యాలు కల్పించాలన్నారు. అటవీ ఉత్పత్తు లైన తేనె, ఔషధ గుణాలు కలిగి మొక్కలు, తునికాకు సేకరణ ద్వారా శాశ్వత అభివృద్ధికి చర్యలు చేప ట్టాలన్నారు. ఒంటరి మహిళలు, దివ్యాంగులు, భూమి, ఇల్లు లేని నిరు పేదలు వెనుకబడిన తరగతులు, షెడ్యూల్డ్, షెడ్యూల్ ట్రైబల్ కేటగిరీలకు చెందిన వారిని గుర్తించి అభివృద్ధి ఫలాలు అందించాలన్నారు. వీసీలో డీఆర్‌డీవో చిన్న ఓబులేసు, డీఆర్‌డీఏ కోఆర్డినేటర్ అంజయ్య, డీఎంహెచ్‌వో స్వరాజ్యలక్ష్మి, డీడబ్ల్యువో రాజేశ్వరి పాల్గొన్నారు.



జాజాలలో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఆవిష్కరిస్తున్న నాయకులు

## బీఆర్ఎస్ హయాంలోనే ఎస్సీవర్గీకరణకు తీర్మానం

వంగూరు, ఫిబ్రవరి 5 : ఎస్సీ వర్గీకరణ కోసం గత బీఆర్ఎస్ హయాంలోనే శాసనసభలో తీర్మానం ప్రవేశపెట్టి ఆమోదం పొందడంతో పాటు కేంద్రానికి పంపించారని ఎమ్మార్పీస్ మండల నాయకులు సైదులు పేర్కొన్నారు. ఈ నెల 7న హైదరాబా ద్‌లో నిర్వ హించే లక్ష డప్పులు–వెయ్యి గొంతుకలు కార్యక్రమ పోస్టర్‌ను బుధవారం జాజాల గ్రామంలో సంఘం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో చిన్నయ్య, ఆంజనేయులు, కృష్ణయ్య, బాలస్వామి, వెంకటయ్య, నాగయ్య, జంగయ్య, శ్రీను, రమేశ్, మశయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతువ్యతిరేఖ ప్రభుత్వం

పెద్దకొత్తపల్లి, ఫిబ్రవరి 5 : కాంగ్రెస్ ప్రభుత్వం రైతువ్యతిరేక ప్రభుత్వమని మండల బీఆర్ఎస్ అధ్య క్షుడు గణేశ్‌రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లా డారు. ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందన్నారు. పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయలేదని అలాగే రైతుభరోసా కూడా ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ హయాంలో రైతులు భారీగా నష్టపో తున్నట్లు పేర్కొన్నారు. వెంటనే రైతులపట్ల వ్యతిరేఖ వైఖరి మానుకోవాలని హితవు పలికారు.

# భారతీయ సంస్కృతిని పెంచాలి

కల్వకుర్తి రూరల్, ఫిబ్రవరి 5 : యువతీ యువకులు, భావి భారత పౌరులు, పాశ్చాత సంస్కృతిని వీడి ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిన భార తీయ సంస్కృతిని పెంపొందించుకోవాలని రిటైర్డు ఐఏఎస్ అధికారి చామర్తి ఉమామహేశ్వర్‌రావు పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని సరస్వతి శిశు మందిర్‌లో విద్వత్ పరిషత్ పాల మూరు విభాగ్ ఆధ్వర్యంలో విద్యత్ సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ఆయనతో పాటు పలువురు హాజరై సరస్వ తీమాతకు పూజలు నిర్వహించిన అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చాలా మంది యువతీ యువకులు విదేశీ సంస్కృతి సంప్రదాయాలను ఆచరిస్తున్నారని ప్రపంచంలోని పలు దేశాల ప్రజలు మాత్రం భారతీయ సంస్కృతి సాంప్రదా యాల గొప్పతనం తెలుసుకుని వాటిని పాటిస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం అతి థులను నిర్వాహకులు సత్కరించారు. కార్యక్రమంలో దక్షిణమధ్య క్షేత్ర అధ్యక్షుడు సూర్యనారాయణరావు, కన్వీనర్ యుగంధర్ రెడ్డి, తెలంగాణ కన్వీనర్ ప్రకాశ్‌రెడ్డి, నర్సిరెడ్డి, మురళీధర్‌రెడ్డి ఉన్నారు.

## విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలి : ఎమ్మెల్యే

అచ్చం పేట టౌన్, ఫిబ్రవరి 5: విద్యుత్ సర ఫరాలో అంతరాయం లేకుండా చూడాలిఅని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. బుధవారం అచ్చం పేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విద్యుత్ శాఖ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమా వేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గంలో ఎక్కడ కూడా విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డీఈ, ఏడీఈ, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## 7న వాహనాల వేలం

కల్వకుర్తి, ఫిబ్రవరి 5 : కల్వకుర్తి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ ఎక్సైజ్ కేసుల్లో పట్టుపడిన వాహనాలను ఈ నెల 7న శుక్రవారం వేలం వేస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ వెంక ట్ రెడ్డి తెలపారు. ఉదయం 10:30 గంటలకు కల్వకుర్తి ఎక్సైజ్ పోలీస్‌స్టే షన్ ఆవర ణలో వాహనాలకు వేలం పాట ప్రారంభమ వుతుందని సీఐ చెప్పారు.

## కార్పొరేట్లకే పెద్దపీట కేంద్రబడ్జెట్

కొల్లా పూర్ రూరల్, ఫిబ్రవరి 5 : కేంద్రబడ్జెట్ కార్పొరేట్లకు పెద్దపీట వేసిందని, పేదలకు అన్యాయం చేసిందని వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్య క్షుడు సురేందర్ అన్నారు. మండలంలోని ఎర్రగట్టు బొల్లారం గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం నూతనంగా 10 మందితో కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీ అధ్య క్షుడిగా మహేశ్, ప్రధాన కార్యదర్శిగా చంటి, ఉపాధ్యక్షుడిగా భగవాన్ సహాయ కార్యదర్శిగా వెంకటనర్సు, సభ్యులును ఎన్నుకున్నారు.

# ప్రజావ్యతిరేక బడ్జెట్‌ను సవరించాలి




రాస్తారోకో చేస్తున్న ప్రజా సంఘాల నాయకులు

నాగర్‌కర్నూల్ టౌన్, ఫిబ్రవరి 5 : ప్రజా వ్యతి రేక బడ్జెట్‌ను వెంటనే సవరించాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వ హిచారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం పెట్టినటువంటి బడ్జెట్ ప్రజలకు అనుకూలంగా లేదని, దేశ అభివృద్ధి కాకుండా దేశ తిరోగమనానికి అద్దం పట్టేలా ఉందని, వెంటనే బడ్జెట్‌ను సవరించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ రంగానికి గతేడా దితో పోలిస్తే రూ.10వేలకోట్లు తగ్గించారని, యూరియాపై ఇస్తున్న సబ్సి డీ తగ్గించారని, కాంప్లెక్స్ ఎరువులపై కూడా సబ్సిడీ తగ్గించారన్నారు. ఈ ప్రజా వ్యతి రేక బడ్జెట్‌ను వెంటనే సవరించాలని ప్రజా సంఘాల డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, నాయకులు బాల్ రెడ్డి, శంకర్‌నాయక్, ఆంజ నేయులు ఉన్నారు.

## పేదల బడ్జెట్ కాదు పెద్దల బడ్జెట్

నాగర్‌కర్నూల్ రూరల్, ఫిబ్రవరి 5 : కేంద్ర బడ్జెట్ పేదల బడ్జెట్ కాదని ఇది పెద్దల బడ్జెట్ అని సీపీఎం శాఖ కార్యదర్శి సురేశ్ అన్నారు. బుధవారం మండలంలోని బొందలపల్లిలో కేంద్రబడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర బడ్జెట్ బడా కార్పొరేట్ల ప్రయోజనాలను కాపాడే బడ్జెట్‌గా ఉన్నదని సామాన్య ప్రజలకు నేరుగా లబ్ధి కల్పించేందుకు ఎలాంటి పథకం లేదన్నారు. కార్యక్రమంలో సుభాష్, సుల్తాన్ మహేశ్, బంగారయ్య, శేఖర్ పాల్గొన్నారు.

# 'పది'లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

- డీఈవో రమేశ్‌కుమార్



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న డీఈవో రమేశ్‌కుమార్

వంగూరు, ఫిబ్రవరి 5 : పదో తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించాలని డీఈవో కోరారు. మండల కేంద్రంలోని బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలతో పాటు మండలంలోని డిండిచింతపల్లి, నిజాంబాద్ గ్రామాల పాఠశాలలను బుధవారం డీఈవో ఆకస్మిక తనిఖీ చేశారు. వంగూరు పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి ఉపా ధ్యాయులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదో తరగతి అన్ని సబ్జెక్టుల సిలబస్ వారిగా వార్షిక పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయాలని ఉపా ధ్యా యులను ఆదేశించారు. సమయపాలన పాటించి అంకితభావంతో పని చేయాలన్నారు. కార్యక్రమంలో ఉపా ధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### అంకితభావంతో విధులను నిర్వర్తించాలి

ఉప్పునుంతల, ఫిబ్రవరి 5 : ఉపా ధ్యా యులు ప్రభుత్వ పాఠశాలలకు సమయపాలన పాటిస్తూ అంకితభావంతో విధులను నిర్వర్తించాలని డీఈవో రమేశ్‌కుమార్ సూచించారు. బుధవారం పిరట్వాన్‌పల్లి ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వం విద్యపై ప్రత్యేకదృష్టి సారించిందని, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి చర్యలు తీసుకుంటుందన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల అభ్యున్నతికి పని చేయాల్సిన బాధ్యత ప్రతి ఉపా ధ్యా యుడిపైన ఉందన్నారు. ప్రాథమికస్థాయి నుంచి అన్ని సబ్జెక్టులలో రాణించేలా చర్యలు తీసు కోవాలన్నారు.

# మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దు





ఫ్లెక్సీ, పోస్టర్‌లను ఆవిష్కరిస్తున్న సీఐ నాగార్జున

- కల్వకుర్తి సీఐ నాగార్జున

కల్వకుర్తి రూరల్, ఫిబ్రవరి 5 : పాఠశాలలకు, కళాశాలలకు చదువుకునేందుకు వెళ్తున్న మైనర్లకు తలిదండ్రులు వాహనాలు ఇవ్వొద్దని సీఐ నాగార్జున కోరారు. బుధవారం పట్టణంలోని సీఐ కార్యాలయంలో వివేకానంద యూత్ అధ్య క్షుడు శి వ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమా దాల నివారణ కార్యక్రమంలో భాగంగా పోస్టర్, ఫ్లెక్సీలను సీఐ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ఏదో ఒక చోట రోడ్డు భద్రతా నియమాలపైన అవగాహన లేని మైనర్లతో రోడ్డు ప్రమాదాలు చోటు చేసు కుంటున్నాయన్నారు. మైనర్ల వాహనాలు ఇస్తే వారిపైన వారి తల్లిదండ్రుల పై చర్యలు తీసుకుం టామన్నారు. అనంతరం వివేకానంద యూత్ సభ్యులు పట్ట ణంలోని పలు ప్రైవేట్ పాఠశాలలో మైనర్ డ్రైవింగ్‌ల వల్ల చోటు చేసుకుంటున్న ప్రమాదాల పై అవగా హన కల్పించారు.కార్యక్రమంలో స్పెషల్ వాలంటీర్లు, ఆయాపాఠశాలల ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు ఉన్నారు.

# సర్కారు దవాఖానలో వైద్యం కరువు




డాక్టర్ రెఫర్ చేసిన లేఖ

### తేలుకు మందుల్లేక జిల్లా కేంద్రానికి రెఫర్

అచ్చం పేట రూరల్, ఫిబ్రవరి 5 : పేరుకే అచ్చంపేట వంద పడకల దవాఖాన,, కాని ఇక్కడ వైద్యసదుపా యాలు నిల్ అని నియోజకవర్గ ప్రజలు పెదవి విరుస్తున్నారు. అందుకు అనుగుణంగానే ఓ రోగికి తేలు కుట్టి దవా ఖానాకు వెళ్లగా అటువంటి ఘటనే చోటు చేసుకున్నది. మండలంలోని సింగారం చెందిన జర్పులనారమ్మకు తేలు కుడితే రెండు, మూడు ఇంజెక్షన్ ఇచ్చి నీకు నొప్పి తగ్గడం లేదని ఇ క్కడ సరైన సూదులు, మందులు నొప్పుల కు పోటు మంటలకు తగ్గించడానికి అందు బాటులో డ్యూటీ డాక్టర్ రోగులకు సర్దిచెప్పి నాగర్‌కర్నూల్‌కు రెఫర్‌లెటర్ అందించారు. చేసేది లేక తేలు కుట్టిన పోట్ల మంటలతోనే రోగి ఇంటిముఖం పట్టారు. చిన్న తేలుకుడితే వైద్యం అందించలేని స్థితిలో అచ్చంపేట దవాఖాన ఉందని ఇదే మాదిరిగా దవాఖాన ఎట్లా వుందో కాంగ్రెస్ సర్కారు పాలన కూడా అట్లే ఉందని ప్రజలు పెదవి విరుస్తున్నారు.

# ఘనంగా క్షేత్ర దినోత్సవం



ఆముదంపంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

వంగూరు, ఫిబ్రవరి 5 : మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో ఓ రైతు సాగు చేసిన ఆముదంపంటలో ఘనంగా క్షేత్ర దినోత్సవాన్ని వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. కార్యక్రమానికి పాలెం వ్యవసాయ యూనివర్సిటీకి చెందిన ఆముదంవిభాగం శాస్త్రవేత్తలు డా.నళిని, డా.సదయ్య, డా.ఈశ్వర్‌రెడ్డి, డా.దివ్యరాణి, డా.మాధురి పాల్గొని ఆముదం పంటను పరి శీలించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు ఆముదం పంటపై రైతులకు సాగు పద్ధతులు, సస్యరక్షణ చర్యలను వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు కేవీఎన్‌రెడ్డి, ఏవో ప్రియదర్శిని, ఏఈవో ప్రేమ్‌కుమార్‌తో పాల్గొన్నారు.

## డ్రంకెన్ డ్రైవ్‌లో మూడు రోజుల జైలు శిక్ష..

కల్వకుర్తి రూరల్, ఫిబ్రవరి 5 : డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో కల్వకుర్తికి చెందిన అభినయ్ అనే వ్యక్తికి 3 జైలుశిక్ష రూ.వంద జరిమానాను సివిల్‌కోర్టు న్యాయమూర్తి కావ్య విధించినట్లు ఎస్సై మాధవ రెడ్డి తెలిపారు. పట్టణంలో ఇటీవల పోలీసులు నిర్వహించిన వాహనాల తనిఖీలో అభినయ్ అనే వ్యక్తి డ్రెంక్‌న్‌డ్రైవ్ కేసులో పట్టుబడగా బుధవారం అతడిని కోర్టులో ప్రవేశపెట్టగా మూడు రోజుల జైలుశిక్ష రూ.100 జరిమానా విధించారు.

**BEFORE THE DYPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: MAHABUBNAGAR**
**Arbitration.No. 2 Of 2024**
**Between**
MARGADARSI CHIT FUND Pvt. Ltd. Mahabubnagar Branch ... **Disputant**
And
M. Venkat Reddy and others ...**Opponents**
To
V. Narendar Goud S/o V. Nagaiah Goud, age 41 years, Occ: Business, R/o H.No.10-156, Indira Nagar Colony, Achampet (Vg) and Mandal, Nagar kurnool District. **(Opponent No. 3)**
WHEREAS The Disputant has filed above Dispute against your and others for Recovery of money. The said Dispute stands posted on **22-02-2025** for your appearance. You are hereby directed to appear before the above Chit Registrar/ Arbitrator by **11:00 AM,** on the said date in person or through advocate, otherwise the matter will be decided on the material available on records.
**// BY ORDER OF THE DYPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR //**
Date:05-02-2025
**K.PRATAP KUMAR** B.Com, LLB., Advocate, Krishna Nivas, H.No.1-4-130/A/7/B, Kamalanehru Colony, Bayammathota, Mahabubnagar .

**BEFORE THE DYPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: MAHABUBNAGAR**
**Arbitration.No. 4 Of 2024**
**Between**
MARGADARSI CHIT FUND Pvt. Ltd. Mahabubnagar Branch ... **Disputant**
And
B. Thirumalesh and others ... **Opponents**
To
Smt. K. Sunitha W/o K. Srinivas Reddy, age 42 years, Occ: Property Holder, R/o H.No. 20-62/2, K.P. Road, Achampet (Vg) and Mandal, Nagarkurnool District. **(Opponent No. 3)**
WHEREAS The Disputant has filed above Dispute against your and others for Recovery of money. The said Dispute stands posted on **22-02-2025** for your appearance. You are hereby directed to appear before the above Chit Registrar/ Arbitrator by **11:00 AM,** on the said date in person or through advocate, otherwise the matter will be decided on the material available on records.
**// BY ORDER OF THE DYPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR //**
Date:05-02-2025
**K.PRATAP KUMAR** B.Com, LLB., Advocate, Krishna Nivas, H.No.1-4-130/A/7/B, Kamalanehru Colony, Bayammathota, Mahabubnagar .

## శంఖారావాన్ని విజయవంతం చేయాలి

కల్వకుర్తి రూరల్, ఫిబ్రవరి 5 : ఈనెల 16న నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో నిర్వహిం చనున్న సగర శంఖారావం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సగర సంఘం జిల్లాధ్య క్షుడు గట్టు శ్రీనివాసులు కోరారు. బుధవారం కల్వకుర్తి పట్టణంలోని స్వాతి మినీఫం క్షన్ హాల్‌లో కల్వకుర్తి డివిజన్ పరిధిలోని సగరులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. సగర శంఖారావానికి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుంచి పెద్దఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో సంఘం కల్వకుర్తి అధ్య క్షుడు సురేశ్ సంఘం నాయకులు భీమయ్య సుధాకర్, శ్రీనివాసులు, తిరుపతయ్య, దామోదర్, దుర్గయ్య, రాజు, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ర్యాలీని విజయవంతం చేయాలి

అమ్రాబాద్, ఫిబ్రవరి 5 : గద్దర్‌పై కేంద్ర హోంసహాయ మంత్రి బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ గురువారం అచ్చంపేటలో అమరవీరుల స్థూపం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు నిర్వహించే ర్యాలీలో మండల నుంచి ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, వేధావులు, విద్యార్థులు, కులప్రజాసంఘాల ప్రతిని ధులు పాల్గొనాలని ఆలిండియా అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు జక్క బాలకి ష్టయ్య బుధవారం పిలు పునిచ్చారు. కార్యక్రమంలో అనిల్, కేశవులు, మహేశ్, శుకూర్ పాల్గొన్నారు.

## డప్పుల పంపిణీ

బల్మూరు, ఫిబ్రవరి 5 : మండలంలోని మంగళకుంటపల్లిలో లక్ష డప్పులు వెయ్యి గొంతుకలు కార్యక్రమానికి డప్పులను పంపిణీ చేశారు. బుధవారం ఓబీసీ జిల్లా అధ్య క్షుడు వంగ గిరివర్ధన్‌గౌడ్ మాదిగ సోదరులకు 15 డప్పులు అందజేశారని మహేశ్, తిరుపతయ్య, శేఖర్, గణేశ్ తెలిపారు.

## ఆర్థికసాయం అందజేత

చారకొండ, ఫిబ్రవరి 5 : మండలంలోని గోకారం గ్రామానికి చెందిన జగన్, జూపల్లి గ్రామానికి చెందిన మల్లమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న సింగిల్ విండో చైర్మన్, బీఆర్ఎస్ నేత జూపల్లి భాస్కర్‌రావు జగన్ కుటుంబానికి రూ.10వేలు, మల్లమ్మ కుటుంబానికి రూ.5వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో ఎర్రవెల్లి మాజీ సర్పంచ్ సాయికుమార్, జూపల్లి ఉప సర్పంచ్ జగపతి, నాయకులు పాల్గొన్నారు.

## హక్కుల కోసం పోరాడాలి

బిజినేపల్లి, ఫిబ్రవరి 5 : విద్య, వైద్యం ఉపాధి హక్కుల కోసం యువత ఉద్య మించాలని డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మధు అన్నారు. బుధవారం మాట్లాడుతూ ఉద్యోగాలు, ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడుతామన్నారు. కార్యక్రమంలో చంద్ర శేఖర్, మహే మూద్‌ఉన్నారు.

## పాలెంలో ఉచిత వైద్య శిబిరం

బిజినేపల్లి, ఫిబ్రవరి 5 : మండలంలోని పాలెంలో మంగళవారం రాత్రి వైఆర్‌జీ కేర్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పాలెం వేంక టేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు, జాతర సందర్భంగా ఉచితంగా వచ్చిన భక్తులకు ఉచితంగా వైద్య సేవలు అందించినట్లు ఆర్గనైజర్ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో హేమలత, శివాని, భాగ్యలక్ష్మి, భాస్కర్ తదితరులు ఉన్నారు.

## నేరళ్లపల్లిలో పశువైద్య శిబిరం

తిమ్మాజిపేట, ఫిబ్రవరి 5 : మండలంలోని నేరాళ్లపల్లిలో పశుసంవర్ధకశాఖ, పశుగ ణాభివృద్ధిశాఖల ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వ హిలాచారు. ఈ సందర్భంగా 35 పశువులకు గర్భకోశవ్యాధి చికిత్సలు, 18 పశువులకు సాధారణ చికిత్స, 38దూడలకు నట్టల నివారణ మందులను అందించినట్లు ఆవంచ పశువైద్యా ధికారి శ్రావణి తెలిపారు.

## సింగోటం వాల్మీకి సంఘం ఎన్నిక

కొల్లా పూర్ రూరల్, ఫిబ్రవరి 5 : మండలంలోని సింగోటం గ్రామంలో నూతన వాల్మీకిసంఘం కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామాధ్య క్షుడిగా అశోక్, ఉపాధ్య క్షుడిగా గోపాల్, సలహా దారులుగా నర్సింహా, ప్రధానకార్యదర్శిగా గొందిరాజు,కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

# క్రైం ఖబర్

## వెల్గొండలో వ్యక్తి ఆత్మహత్య

బిజినేపల్లి, ఫిబ్రవరి 5 : పురు గుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలంలోని చోటుచేసుకున్నది. పోలీసులు తెలి పిన కథనం ప్రకారం.. వెల్గొండకు చెందిన భాగయ్య(58) కొంత కాలంగా కడుపునొప్పితో బాధపడుతున్నాడని తెలిపారు. మంగళవారం కడుపునొప్పిరావడంతో పొలంలో పురుగులమందు తాగి ఆత్మహత్యాయ త్నానికి పాల్పడ్డాడన్నారు. గమనించిన స్థానికులు చికిత్స కోసం తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు తెలిపారు. మృతుడిభార్య అమృతమ్మ ఫిర్యాదు మేరకు బుధవారం కేసునమోదు చేసు కొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

## ఆటోను ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు

నాగర్‌క ర్నూల్ టౌన్, ఫిబ్రవరి 5 : జిల్లా కేంద్రంలోని గీతాంజలి కళాశాల ఎదుట బుధవారం ఆటోను ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో ప్రమాదం చోటుచేసుకున్నది. మహబూబ్‌నగర్ నుంచి నాగర్‌కర్నూల్‌కు వస్తున్న ఆర్టీసీ బస్సు ఆటోను ఢీకొట్టడంతో ఆటోడ్రైవర్‌కు గాయాల య్యాయి. వెంటనే చికిత్స నిమిత్తం జిల్లా దవాఖానకు తరలించారు.

## చారకొండలో పట్టపగలే చోరీ..

చార కొండ, ఫిబ్రవరి 5 : తాళం వేసిన ఇంట్లో పట్టపగలే చోరీకి గురైన ఘటన మండల కేంద్రంలో బుధవారం చోటు చేసుకున్నది. హెచ్‌సీ నాగయ్య కథనం ప్రకారం చారకొండకు చెందిన కాగులశ్రీనయ్య దంప తులు వ్యవసాయ పొలం వద్దకు వెళ్లారు. అతడి కుమార్తె కల్వకుర్తికి కళాశాలకు వెళ్లితిరిగి వచ్చేసరికి గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళం విర గ్గొట్టి ఉన్నారు. వెంటనే ఆమె చుట్టుప్రక్కల ఉన్న వారికి విషయం చెప్పడంతో వచ్చి ఇంట్లో చూడగా బీరువా తాళం ధ్వంసంచేసి బట్టలు, వస్తు వులు చిందర వందరగా పడేశారు. బీరువాలో ఉన్న నగదు రూ. 10వేలు అప హరించుకొని వెళ్లినట్లు వివరించారు. ఇంటిని క్లూస్ టీం వచ్చి నమూనాలు సేకరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసున మోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

## ట్రాక్టర్ బోల్తా .. వ్యక్తికి గాయాలు..

అచ్చం పేట రూరల్, ఫిబ్రవరి 5 : మండలంలోని బోల్గా టపల్లి గ్రామ శివారులో ఇటుకబ ట్టీ దగ్గర మట్టిని ట్రాక్టర్‌తో దమ్ము చేస్తుండగా అదు పుతప్పి ట్రాక్టర్ బోల్తాపడి యువకుడు ప్రమాదం నుంచి తప్పించుకున్న ఘటన బుధవారం మండలంలో చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గద్వాల జిల్లా అయిజ మండలం పెంచికలపాడుకు చెందిన బోయ శివ యజమాని మల్లయ్య దగ్గర పనిచేస్తున్నారు. బుధవారం ఇటుకల తయారీ కిట్టీని ట్రాక్టర్‌తో దమ్ముచేస్తుండగా ప్రమాదవవత్తు బోల్తా పడపడంతో శివ ఇరుక్కుపోయాడు. గమనించిన బీజేపీ రాష్ట్రనాయకుడు మంగ్యానాయక్ సీఐ రవీందర్‌కు సమాచారం ఇచ్చారు. వెంటనే జేసీబీని రప్పించి సహాయకచర్యలు చేపట్టి 108లో అచ్చం పేట దవాఖానాకు తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసు కొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమేశ్ తెలిపారు.

## కోతులు కరవడంతో వ్యక్తి గాయాలు

అచ్చంపేట రూరల్, ఫిబ్రవరి 5 : వ్యక్తికి కోతులు కరవడంతో గాయా లైన ఘటన మండలంలో చోటుచేసుకున్నది. హాజీపూర్‌లో ఆంజ నేయులుపై బుధవారం మిద్దెపైన ఉన్న కోతులు ఒక్కసారిగా దాడిచేసి కిందికి తోసివేయడంతో తీవ్ర గాయపర్చాయని మాజీ ఉపసర్పంచ్ కృష్ణారెడ్డి తెలిపారు. వెంటనే 108లో అచ్చం పేట దవాఖానకు తరలించి ప్రథమచికిత్స అందించారు. తలకు తీవ్ర గాయాలవ్వడంతో జిల్లా కేం ద్రానికి రెఫర్ చేసినట్లు ఆయన తెలిపారు. గతంలో నాగమ్మ అనే మహి ళను కోతులు కరవడంతో తీవ్ర గాయ లైనట్లు ఆయన గుర్తుచేశారు. సంబంధిత అధికారులు గ్రామాల్లో కోతులనివార ణకు చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేశారు.

## ఆలయంలో చోరీకి విఫలయత్నం

నాగర్‌కర్నూల్‌టౌన్, జనవరి 5 : జిల్లా కేంద్రంలోని వాసవీమాత ఆలయంలో చోరీకి విఫలయత్న మైన ఘటన బుధవారం వెలు గులోకి వచ్చింది. స్థానికుల వివరాల ప్రకారం.. వాసవిమాత ఆలయంలోకి మంగళవారం రాత్రి దొంగ వెళ్లి హుండీ తెరవ డానికి ప్రయత్నించగా, రాకపోవడంతో వెనుదిరిగినట్లు స్థానికులు తెలిపారు. దీంతో సీసీ ఫుటేజ్ ఆధారంగా ఆలయ నిర్వాహకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## ఎంపీడీవో కార్యాలయంలో పాము ప్రత్యక్షం

అమ్రాబాద్, ఫిబ్రవరి 5 : ఎంపీడీవో కార్యాలయంలో పాము ప్రత్యక్షమైన ఘటన మండల కేంద్రంలో చోటు చేసుకున్నది. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలోకి పాము రావడంతో అప్రమత్త మైన కార్యాలయ సిబ్బం ది జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న సుమన్‌దాస్ చాక చక్యంగా పామును పట్టు కొని అటవీ సిబ్బంది సహాయం తో అమ్రాబాద్ టైగర్ రిజర్వు ఫారెస్టులో వదిలి పెట్టారు. సుమన్ దాస్ ధైర్య సాహసాలకు పలు వురు అభినందించారు.

## వీధికుక్కల దాడి.. ఐదుగురికి గాయాలు

నాగర్‌క ర్నూల్ టౌన్, జనవరి 5 : నాగర్‌కర్నూల్ మున్సిపల్ పరి ధిలోని ఎండ బెట్ల గ్రామంలోని ఐదుగురిపై వీధి కుక్కలు దాడి చేసిన ఘటన బుధవారం చోటు చేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎండబెట్ల గ్రామానికి చెందిన ఐదుగురిపై వీధి కుక్కలు దాడికి పాల్పడ్డాయి. వెంటనే వారిని స్థానికులు గమనించి జిల్లా కేంద్రంలోని ఏరియాసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. పట్టణంలో వీధికుక్కలు తిరుగుతుండడంతో ప్రజలు భయాందో ళనకు గురవుతున్నారు. వీటినుంచి కాపా డాలని గ్రామస్తులు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

## ప్రసవాల సంఖ్య పెంచాలి



మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో స్వరాజ్యలక్ష్మి

నాగర్‌కర్నూల్ రూరల్, ఫిబ్రవరి 5 : ప్రభుత్వ దవా ఖానల్లో ప్రసవాల సంఖ్యను పెంచాలని డీఎంహెచ్‌వో స్వరాజ్యలక్ష్మి అన్నారు. కలెక్ట రేట్‌సమావేశ మందిరంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులకు సమీక్షా సమావేశం నిర్వహించారు. మాతా శిశు సంరక్షణ సేవలను గర్భిణులు శిశువుల టీకా కరణ కార్యక్రమం అసంక్ర మిత వ్యాధుల నివారణ కార్యక్రమం హెచ్ఐవీ, ఎయిడ్స్ తదితర జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్షా సమావేశం నిర్వ హిచారు. ముఖ్యంగా ప్రధానమంత్రి టీబీ ముక్త్ భార త్‌అభియాన్‌లో భాగంగా గ్రామాల్లో నిర్వ హిస్తున్న నిక్షయ్ శిబిర్‌కు ఆశ కార్యకర్తల ద్వారా క్షయ అనుమానిత రోగులందరికీ తరలించాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటదాస్, డాక్టర్ భీమానాయక్, ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ రవికుమార్, డాక్టర్ కృష్ణమనో హర్ పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాలను విక్రయించాలి

కొల్లా పూర్, ఫిబ్రవరి 5 : విత్తన విక్రయ కేంద్రాల్లో నాణ్యమైన విత్తనాలను రైతులకు విక్ర యించాలని మండల వ్యవసాయ అధికారి చిన్న హుస్సేన్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని సీడ్స్ షాపులను ఆయన ఏఈవోలతో కలసి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా యాసంగి పంటలకు సిద్ధంగా ఉన్న వరి విత్తనాల నమూనాలను సేకరించి నాణ్యత పరీక్షించేందుకు హైదరా బాద్‌కు పంపించారు.

## రైన్‌బో రోస్టర్ కోడి పిల్లల పంపిణీ

అమ్రాబాద్, ఫిబ్రవరి 5 : మండలంలోని ఎల్మపల్లి గ్రామంలో ఐసీఏఆర్, ఎన్ఎంఆర్ఐ భార తీయ వ్యవసాయ పరిశోధన సంస్థ, జాతీయ మాంస పరి శోధన కేంద్రం హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో మహి ళలకు రైన్‌బో రోస్టర్ కోడి పిల్లలను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు మహి ళలకు కోడి పిల్లలను ఏ విధంగా పెంచాలి పెంపకానికి సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అదేవిధంగా కోడి పిల్లల పెంపకంలో వాడే పోషక విలువలు వాటి దానను వివరించి పెంపకానికి అవసరమైన సామగ్రిని అందజేశారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## టీ-సాట్ సీఈవోను సన్మానం

ఉప్పునుంతల, ఫిబ్రవరి 5 : మొద టిసారిగా బుధవారం ఉప్పునుంతల సింగిల్‌విండో కార్యాలయానికి వచ్చిన టీ-సాట్ సీఈవో వేణుగోపాల్‌రెడ్డిని విండో సిబ్బంది ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో విండో చైర్మన్ భూపాల్‌రావు, సీఈవో రవీందర్‌రావు, శేఖర్ రెడ్డితదితరులు పాల్గొన్నారు.

## సమయపాలన పాటించాలి

లింగాల, ఫిబ్రవరి 5 : ఉపాధ్యాయులు సమయపాలన పాటించి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠాలు బోధించాలని ఎంఈవో బషీర్‌అహ్మద్ అన్నారు. బుధవారం సూరాపూర్, మగ్దూం పుర్, కొత్తకుంటపల్లి ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేసి విద్యార్థుల హాజరు శాతాన్ని, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ.. విద్యార్థుల దాగి ఉన్న సామర్థ్యాలను వెలికి తీసేందుకు ఉపా ధ్యా యులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు పర్వ తాలు, ఉపా ధ్యా యులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

కల్వకుర్తి రూరల్, ఫిబ్రవరి 5 : సైబర్ నేరాలు, సైబర్ మోసాలపైఅప్రమత్తంగా ఉండాలని సైబర్ సెక్యూరిటీ డీఎస్పీ గిరి బాబు అన్నారు. బుధవారం రాత్రి మార్చాల సత్యసాయి నగర్ కాటన్‌మిల్లులో కల్వకుర్తి పోలీసుల ఆధ్వర్యంలో సైబర్ జాగరూకత దివస్ కార్యక్రమం నిర్వహించారు. సైబర్ మోసాలు జరిగితే1930కిడయల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. కార్యక్రమంలో సీఐ నాగార్జున, ఎస్సై మాధవరెడ్డి, కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

## కుట్టుశిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

లింగాల, ఫిబ్రవరి 5 : మహి ళలు ఉచిత కుట్టుమిషన్ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని మాతృభూమి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు రమాకాంత్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలో మాతృభూమి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఎంబ్రా యిడరీ తయారీపై శిక్షణ తరగ తులను ప్రారంభించారు. మహిళలు కుట్టు మిషన్ నేర్చుకుంటే ఇంటి వద్దనే ఉంటూనే ఉపాధి పొంది ఆర్థికంగా ఎదగవచ్చన్నారు. కార్యక్రమంలో మహి ళలు ఇందిరమ్మ, సరస్వతి, సంధ్య పాల్గొన్నారు.

## ఉపాధికల్పనే లక్ష్యంతోనే..

బల్మూరు, జనవరి 5 : గ్రామాల్లో నిరు ద్యో గులకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో జాబ్‌మేళా నిర్వ హిచడం జరి గిందని కళాశాల ప్రిన్సిపాల్ రవి అన్నారు. బుధవారం మండలంలోని కొండనాగుల ప్రభుత్వ ఉమామహేశ్వరి డిగ్రీ కళాశాలలో ఫాక్స్ కాన్ కంపెనీ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహించారు. మేళాకు మొత్తం 200 మంది అభ్యర్థులు పాల్గొన్నారు. అందులో 156 మందిని ఎంపిక చేశారు. పురుషులు 71 మంది, స్త్రీలు 85మంది ఉన్నారు.